# ఏజెంట్ ఎక్స్

— వింధ్యవాసిని

**ఆంధ్రుల** అభిమాన దిన పత్రిక 'ప్రజాగీతం' ఆఫీసు అది.

కర్ణాటక రాజధానిలో కొత్తగా వెలిసిన ఈ ప్రాంతీయ విభాగం మంచి సిటీ సెంటర్ అయిన ఎం. జి. రోడ్‌లో ఏర్పాటు అయింది.

రిసెప్షన్ హాలుని ఆనుకుని ఉన్న అడ్వర్టయిజమెంట్ బుకింగ్ సెక్షన్ మూడో కౌంటర్‌లో ఉన్న సత్యనారాయణ చేతిలో పనేమీ లేక, అతి శ్రద్ధగా ఏదో పుస్తకాన్ని చదివేస్తున్నాడు.

ఎవరయినా దగ్గరగా వెళ్ళి పుస్తకానికున్న కవర్ తీసి చూస్తే తప్ప, అది మహా రచయిత మల్లెపూల మహేశ్వర రావు వ్రాసిన గొప్ప డిటెక్టివ్ నవల 'జేబు దొంగ' అని అర్థం కాదు.

తన చుట్టూ ఉన్న ప్రపంచంలో జరుగుతున్న దేమిటో తెలుసుకునే వీలు లేనంత శ్రద్ధగా పుస్తక పఠనంలో లీనమయి ఉన్నాడు సత్యం అని పిలువబడే సత్యనారాయణ.

కథా నాయకుడు జేబు దొంగ మల్లిక్ చేస్తున్నంత ఆత్రత, ఆవేశం, ఆనందం కనిపిస్తున్నాయి అతని ముఖంలో.

సత్యానికి డిటెక్టివ్‌ల పిచ్చి ఇవేళ్టిది కాదు. ఎన్నాళ్ళనుంచో ఉన్న ఈ ఆసక్తి వల్లనే అతి కష్టంమీద మూడుసార్లు దండయాత్రలు చేశాక గానీ, ఇంటర్మీడియట్ గట్టెక్కలేకపోయాడు. అంతటితో చదువుకు ఫుల్‌స్టాప్ పెట్టేశాడు. కిందా మీదా పడి ఈ ఉద్యోగం దొరికించుకున్నాడు. అదయినా ఉద్యోగం కోసం బెంగుళూరికి రావటంతో తన కిష్టమయిన డిటెక్టివ్ పుస్తకాలు దొరకటం చాలా ఇబ్బంది అయిపోయింది పాపం సత్యానికి.

కథ ప్రారంభంలో జేబు దొంగగా ఉన్న మల్లిక్—సగం అయేసరికి గజ దొంగగా మారిపోవటమూ, తను రహస్య గూఢచారిగా పని చేయమని ఎన్నో ఆశలు చూపిన విదేశీ ముఠాకి లొంగకుండా దేశ భక్తిని ప్రదర్శించుకోవటమూ గొప్పగా తోచాయి మన హీరోకి.

ప్రస్తుతం అమెరికన్ స్టయిల్‌లో కుట్టించిన కాఫీ రంగు సూటు వేసుకుని బ్రహ్మాండంగా అలంకరించబడిన నైట్ క్లబ్‌లో డాన్సర్‌తోబాటుగా డాన్స్ చేస్తూ, ఆమె మెడలో ఉన్న లక్షలు ఖరీదు చేసే నెక్‌లెస్‌ని దొంగిలించే ప్రయత్నంలో ఉన్నాడు మల్లిక్ (నైట్ క్లబ్ కేబరే డాన్సర్ మెడలోకి అంత ఖరీదయిన నెక్‌లెస్ ఎట్లా వచ్చిందన్న సందేహం రచయితగ్గానీ, సత్యానిగ్గానీ వచ్చే అవకాశం లేదు).

వూపిరి పీల్చటం కూడా మరిచిపోయి చదువుతున్నాడు సత్యం. ఇంక కౌంటర్ అవతల ఉన్న మనిషి ఏం కనిపిస్తాడు అతనికి.

"ఎక్స్యూజ్ మీ" అన్న మాటలు వినిపించి—

"ఏం కావాలండీ?" అన్నాడు పుస్తకంలోంచి తల ఎత్తకుండానే.

"ఈ ప్రకటన క్లాసిఫైడ్స్‌లో వేయాలి."

"వ్రాసుకొచ్చారా?"

అవతలి మనిషి చేతిలో ఉన్న కాగితం ఇవతలి కొచ్చింది.

అందులో ఉన్నదేమిటో చదివే వోపిక లేదు సత్యానికి. గబగబా పదాలు లెక్క పెట్టి, పేపర్ కాలంలో ఎన్ని లైన్లు అయేదీ మనసులోనే గుణించుకుని, చార్జి ఎంతయేదీ ఒక్క నిముషంలో కనుక్కున్నాడు.

పదిహేను రూపాయలకి బిల్ వేసి అందించాడు. అవతలి ఆయన అందించిన కేష్ డ్రాయర్‌లో కేష్ బాక్స్‌లో వేసుకున్నాడు.

అప్పుడే గదిలో ఉన్న గుమస్తా లందరికీ కాఫీలు వచ్చాయి. తప్పనిసరిగా పుస్తకాన్ని మూసి, టేబిల్ మీదున్న కాగితాన్ని ఫైల్లో పెట్టబోయాడు సత్యం. అంతే —అరచేతిలో బాంబు పేలినట్లుగా ఉలిక్కి పడ్డాడు

ఆ కాయితంలో ఇట్లా ఉంది.

"వీర్‌సీ—మిర్‌మీ—దర్‌ద—
కోర్‌కో—పర్‌పం—లెర్‌లే—దుర్‌దు —
నిర్‌నీ—వెర్‌వే—సర్‌నా—అర్‌లై —
పుర్‌పు—వెర్‌వెం—టర్‌ట—నెర్‌నే—
ఇర్‌ఇం—టర్‌టి— కర్‌కి—రర్‌రా —
నిర్‌నీ అర్‌ఆనర్‌సందర్‌ద్."

ఇదేం భాష ఇట్లా ఉంది? దీని కర్థంఏమిటి? ఇట్లా లెక్క పెట్టలేవన్ని సందేహా లొచ్చాయి సత్యానికి.

ఇక్కడికి వచ్చాక కొద్దిగా కన్నడం, తమిళం నేర్చుకున్నాడు. కానీ, కాగితంలో ఉన్నది రెండిట్లో ఏదీ కాదు. అయినా మరేదో భాష అయితే తెలుగు పత్రికలో ప్రకటించమని ఎందుకిస్తారు? అక్షరాలు తెలుగువే కానీ, పదాలు, వాటిని వ్రాసిన తీరు మాత్రం ఏమిటో కొత్తగా, విచిత్రంగా ఉంది.

హఠాత్తుగా ఒక వింత ఆలోచన తళుక్కుమంది సత్యం బుర్రలో. కొంపదీసి ఇదేదో కోడ్ లాంగ్వేజి కాదు కదా? ఇట్లాంటివి మామూలుగా గూఢ చారులూ, పెద్ద దొంగల ముఠాలు, గాంగులవాళ్ళు ఉపయోగిస్తుంటారట. (అని అతను ఏదో డిటెక్టివ్‌లోనే చదివేడు, ఎప్పుడో).

అంతే—గబగబా కౌంటర్ దాటి అవతలికి వెళ్ళి కిటికీలోంచి చూశాడు. వీళ్ళ ఆఫీస్ రెండవ అంతస్తులో ఉండటం వల్ల రోడ్ అంతా కనిపిస్తుంది. తమ ఆఫీస్ ముందరే ఉన్న బస్‌స్టాప్‌లో నిలుచుని ఉన్నాడు ఆ వ్యక్తి—ఈ వింత ప్రకటన వ్రాసి ఇచ్చిన అతను.

నిజానికి అతని ఒడ్డూ పొడుగూ, వేసుకున్న బట్టల రంగూ మాత్రమే చూచాయగా గుర్తున్నాయి సత్యానికి. అంతకన్నా ఎక్కువ తెలిసేందుకు ఆ వ్యక్తిని ఇతను ముఖంలో ముఖం పెట్టి చూసిం దేదీ? ఛ ఎంత పని చేశాను అనుకున్నాడు.

మనుషుల్ని తెలియకుండా వెంబడించటం, రహస్యాలు ఛేదించటం లాంటి డిటెక్టివ్ వర్క్ గురించి ఎంతో చదవటమే, గానీ, ఆ అనుభవం లేదు తనకు.

ఆ మనిషి చూస్తే మామూలుగానే ఉన్నాడు కానీ, అతను ఇచ్చిన ప్రకటన, ఆ భాష అంతా విచిత్రంగా అనుమానాస్పదంగా ఉంది. దీని వెనుక ఉన్న కథ ఏమిటో కనుక్కోవాలి అనిపించింది. ఆ వూహే గొప్ప థ్రిల్ కలిగించింది సత్యానికి.

ఇంకొక్కక్షణం కూడా ఆగలేక పోయాడు. రెండో కౌంటర్ అతనికి చెప్పి బయలుదేరాడు. టైం చూశాడు. ఆఫీసు మూసేందుకింకొక్క అరగంట మాత్రమే ఉంది. పరవాలేదు అనుకుని, పక్కనున్నచీఫ్ రూంలోకితొంగిచూశాడు. కుర్చీ ఖాళీగా కనిపించింది. పర్మిషన్ తీసుకోవలసిన అవసరం లేనందుకు సంతోషిస్తూ కిందికి వచ్చాడు.

సత్యంకి కావలసిన వ్యక్తి 'ఏజెంట్ ఎక్స్' ఇంకా బస్టాప్‌లోనే ఉన్నాడు. దగ్గరికి వెళితే అనుమానం కలగవచ్చని కాస్త దూరంగా ఈ చివరన నిలుచుని చూస్తున్నాడు సత్యం అతన్ని.

ఆ బస్టాపులో ఉన్న చాలామంది మామూలు మనుషుల్లాగే ఉన్నాడు అతను కూడా. పెద్ద ప్రత్యేకత ఏమీ లేదు.

అయినా—దొంగలు, గూఢచారులు అయినంత మాత్రాన మామూలు మనుషుల్లా ఉండకూడదేమిటి? నా పిచ్చిగానీ... అనుకున్నాడు సత్యం తనలో తను.

అసలు అట్లా మామూలుగా కనిపించి నలుగుర్లో కలిసి పోవటం ఒక రకమయిన ట్రిక్ అని తనకి తెలీదా ఏం?

ఆ చివరన సిమెంటు స్తంభానికి ఆనుకుని నిలుచుని సిగరెట్ కాలుస్తూ, ఎటో చూస్తున్న ఆ మనిషిని చూడీ చూడనట్లుగానే నఖశిఖ పర్యంతం పరిశీలించాడు సత్యం. నల్ల పాంటు మీద, తెలుపులో నీలం చారలున్న షర్ట్ టక్ చేశాడు. దాని మీద ఇటుక రంగు అర కోటు వేసుకుని ఉన్నాడు. దాని గుండీలన్నీ వదిలేసే ఉన్నాయి.

సిగరెట్ అయిపోయింది కాబోలు. కింద పడేసి కాలితో రాస్తున్నప్పుడు, అతని కాలిబూటు కూడా ఇటుక రంగులోనే ఉండటం గమనించాడు సత్యం.

అట్లా స్టైల్‌గా సిగరెట్ కాల్చటం, కింద పడేసి కాలితో రాయటం నేర్చుకోవాలని చాలా మోజు సత్యానికి. కానీ అలవడింది కాదు' ఒక్కసారి, ఒక స్నేహితుడిచ్చిన చార్మినార్ సిగరెట్ కాల్చబోయి, పొరబోయి, వూపిరి తిప్పుకోలేని దగ్గులో నానా అవస్థ పడ్డాడు. అప్పటి నుంచీ మళ్ళీ దాని జోలికి వెళ్ళలేదు అతను. పైగా అవి కాల్చే తన స్నేహితులనిచూస్తే అట్లాంటి మూడు పాకెట్లు కొన్న డబ్బుకి మంచి డిటెక్టివ్ పుస్తకం ఒకటి కొనుక్కోవచ్చు కదా అనిపిస్తుంది సత్యానికి.

మూడు సిటీ బస్‌లు వచ్చి వెళ్ళాయి. అతను ఎందులోనూ ఎక్కలేదు. ప్రతీ

సారీ, అతను ఇందులోనే ఎక్కుతాడు కాబోలు అనుకుని నాలుగడుగులు ముందుకు వేయటం, అతను అలాంటి ప్రయత్నం ఏదీ చేయక పోవటంతో విరిచి పోవటం చేస్తున్నాడు సత్యం.

విసుగెత్తింది. నాలుగో బస్ వచ్చి నిలుచున్నప్పుడు, ఏం పట్టనట్లుగా అటువంటివు దూరంలో ప్లాజా టాకీస్ ముందర పోస్టర్‌లో జేమ్స్‌బాండ్‌ని, అతని పక్కన బికినీలో ఉన్న అమ్మాయిని చూస్తూ ఉండి పోయాడు.

అతను అటునుంచి ఇటు తిరిగే సరికి, ఏజెంట్ ఎక్స్ నిలుచున్న చోటు ఖాళీగా ఉంది.

''అరె'' అనుకుని కదులుతున్న బస్సు వయిపు చూశాడు. డోర్‌ని అనుకునే ఉన్న సీట్‌లో కూర్చుని ఉండటం కనిపించింది. అంతే! ఒక్క గెంతులో ఎగిరి బస్ ఫుట్‌బోర్డు మీద కాలు ఆన్చాడు సత్యం.

అప్పుడే స్పీడ్ అందుకుంటున్న బస్‌లోంచి జారి కింద పడేవాడే, అదృష్టవశాత్తూ కండక్టర్ చేయి అందించి లోపలికి లాక్కోక పోతే. ''ఇంతసేపూ ఏం చేస్తున్నావయ్యా, ఏమిటీ హడావిడి?'' అని కసురుతున్న కండక్టర్‌కి క్షమాపణలు చెప్పుకుని, బార్ ఒకటి దొరకబుచ్చుకుని నిలుచున్నాడు.

ఏజెంట్ ఎక్స్ టికెట్ తీసుకుంటూ టవున్‌హాల్ అనటం వినిపించింది. తన అనుమానం కలగకుండా ఉండేందుకు టవున్‌హాల్ తరవాతి స్టాప్‌కి కొన్నాడు టిక్కెట్టు.

హమ్మయ్య అనుకుని నిశ్చింతగా నిలుచున్నాడు. బస్సుకదలికలతో బాటుగా వూగుతూ.

మ్యూజియం స్టాప్‌లో పది మంది కాలేజీ అమ్మాయిల గుంపు బస్ ఎక్కింది బిలబిలమంటూ.

కుందనం బొమ్మలా చూడ చక్కగా ఉన్న ఒక అమ్మాయి సత్యం దగ్గరగా నిలుచుంది. బస్సు కుదుపుల్లో అప్పుడప్పుడూ భుజాలు రాసుకుంటున్నాయి. తన అసలు పని మరిచి, మత్తులో పడిపోయాడు సత్యం.

ఏదో ఒక ఉద్యోగం అయితే చేస్తున్నాడుకానీ, పట్టుమని ఇరవయ్యేళ్ళయినా లేనివాడికి పెళ్ళేమిటని ఇంట్లో ఇంకా సంబంధాలు చూడటం, పెళ్ళిచూపుల తతంగాలు లాంటి వేమీ చేయటం లేదు.

పక్కనే అనుకున్నట్లుగా నిలుచుని ఉన్న అమ్మాయి చేతిని ఒక్కసారి తాకితే ఎట్లా ఉంటుంది. ఏమో అంత ధైర్యం తనకుండా అన్న మీమాంసలో పడిన సత్యం బస్ కార్పొరేషన్ ఆఫీస్ ముందు ఆగటం, ఏజంట్ ఎక్స్ అక్కడే దిగి పోవటమూ కొంచం ఆలస్యంగా గుర్తించాడు.

అయినా సరే కదులుతున్న బస్సులో నుంచే జనాన్ని తప్పించు కుని కిందికి దూకేశాడు లాఘవంగా. టవున్‌హాల్‌కి టికెట్ కొని, ముందే దిగేశాడేమిటీ అనుకున్నాడు సత్యం. అయినా ఇదీ ఒక రకమయిన ట్రిక్ కాబోలు అనుకున్నాడు మళ్ళీ.

సోనీలే. టవున్ హాల్‌లో ఈయన ఏ డ్రామానో, మాజిక్ షోనో చూస్తూ కూర్చుంటే నేను వీధిలో కాపలా కాయాలి ప్రోగ్రాం అయేదాకా ఆ బెడద తప్పింది అనుకున్నాడు—అప్పటికే అంత దూరంలో పెట్రోల్ బంక్‌ని దాటి కబ్బన్‌పార్క్ రోడ్‌లోకి మళ్ళిన ఏజెంట్





## చేతి పనిని ఒకదానిని నేర్చుకొనుము రేడియో అండ్ టెలివిషన్ శిక్షణ

ముఖముఖిముగాను, తపాలుద్వారాను అన్ని రకములైన రేడియో, టెలివిషన్. టేప్ రికార్డర్, ఆంప్లిఫయరులను మంచి పద్ధతిలో మరమ్మతు చేయుటకును, కూర్చుటకును శిక్షణ ఇచ్చుచున్నాము.

ఏర్ కండిషనర్ అండ్ రెఫ్రిజిరేటరు.

శిక్షణ : ముఖముఖిముగాను, తపాలు ద్వారాను అన్ని రకములైన ఏర్ కండిషనర్, రెఫ్రిజిరేటరు, వాటరు కూలర్, డీప్ఫ్రీజర్, కాంబినేషన్ కూలర్, పేకేజి యూనిట్ సెంట్రల్ ప్లాంట్, సాఫ్ట్ ఐస్‌క్రీం మొదలగు మిషన్లను మరమ్మతు చేయుటకు శిక్షణ ఇచ్చుచున్నాము.

మోటారు రీ వైండింగ్ అండ్ హవుస్ వైరింగ్ శిక్షణ.

అన్ని రకములైన టేబిల్‌ఫ్యాన్, సీలింగ్ ఫేన్, సింగిల్ ఫేస్, 3 ఫేస్ మోటారులను అన్యుల సహాయము లేక వైండింగ్ చేసి యంత్రింప జేయుటకును, ఆటోమేటిక్ స్టార్టర్, సెమి ఆటోమేటిక్ స్టార్టర్, రివర్స్ టైప్ స్టార్టర్, స్లిప్‌రింగ్ స్టార్టర్ లాంటి ఎలక్ట్రిక్ పరికరములను మరమ్మతు చేయుటకును, ట్రాన్స్‌ఫార్మర్ వైండింగ్ చోక్ వైండింగ్ నేర్పించుచున్నాము. హవుస్ అంట్ వైరింగ్ కోర్సు ఉన్నది. తపాలు ద్వారాను నేర్చుకొనవచ్చును. వెల్డర్, ఫిట్టర్, టర్నర్, కార్ మెకానిక్, ప్లంబర్, కార్‌పెంటర్, టైలరింగ్ మొదలగు కోర్సులును, హాస్టల్ వసతి కూడా ఉన్నది.

వివరములకు 35 పైసల స్టాంపు పంపవలెను.

### ప్రిన్సిపాలు వి. గోవిందస్వామి

రచించిన టెక్నికల్ పుస్తకములు

1. రేడియో మెకానిజం అండ్ రిపేరింగ్ (తమిళనాడు సర్కారు వారిచే బహుమతి పొందినది)
2. ట్రాన్సిస్టరు మెకానిజం అండ్ రిపేరింగ్.
3. టెలివిషన్ మెకానిజం అండ్ రిపేరింగ్.
4. ఆంప్లిఫయరు మెకానిజం అండ్ రిపేరింగ్.
5. రెఫ్రిజిరేషన్; ఏర్ కండిషనర్ మెకానిజం అండ్ రిపేరింగ్.
6. మోటారు రీ వైండింగ్.
7. టేప్ రికార్డర్ మెకానిజం అండ్ రిపేరింగ్.

పై పుస్తకములను చదివి అన్యుల సహాయము లేక రిపేరులను సరి చేయవచ్చును. ధర వివరములకు వ్రాయుము.

వి. పి. పి. లేదు.

**GEMINI INSTITUTE OF ENGINEERING TECHNOLOGY,**

**13, UMPHERSON STREET, MADRAS-600 001.**

ఎక్స్‌ని పెద్ద అంగలు వేసి అనుసరిస్తూ.

ఆ వ్యక్తి బాగా ఒడ్డు, పొడుగూ ఉండి ఆజానుబాహువుగా ఉన్నాడు. అతను మామూలుగా నడుస్తున్నా అతన్ని దృష్టిలోనుంచీ దాటకుండా వెంబడించేందుకు పరుగు పెట్టినట్లే ఉంది సత్యానికి.

లైబ్రరీ భవనానికి కనుచూపు మేరలో పూవుల తోట మధ్యగా అవిశచెట్టు నానుకుని ఉన్న ఒక సిమెంటు బెంచి మీద కూలబడ్డాడు ఏజెంట్ ఎక్స్.

టైం చూసుకున్నాడు సత్యం. ఆరున్నర అవుతోంది. ఆఫీస్‌లో కాఫీతాగి చాలా సేపయింది. ఎక్కడయినా కాఫీ తాగితే బాగుండు ననిపిస్తోంది. కానీ చేతిలో పని వదిలేసి ఎట్లా పోతాడు?

ఈ మనిషేమిటి వచ్చి వచ్చి ఇక్కడ కూచున్నాడని విసుగ్గా ఉంది సత్యానికి. కబ్బన్‌పార్క్‌కి సరదాగా వచ్చే వాళ్ళెవరూ నిర్మానుష్యంగా కనిపించే ఇలాంటి చోట్లలో కూర్చోరు. లైబ్రరీకి అవతల, విధానసౌధకి ముందర, హైకోర్టు భవనం దగ్గిర దండిగా జనం ఉంటారు. అక్కడయితే కాఫీలు, తినుబండారాలు అందించే మొబైల్ కాంటీన్ కూడా ఉంటుంది.

ఇప్పుడు తనుకాఫీ కోసం అంత దూరం వెళితే ఈ మనిషి చెయ్యి జారి పోవటం తధ్యం. చూడబోతే కాళ్ళకి బలపాలు కట్టుకున్న వాడిలా ఉన్నాడు. అందుకేనేమో ఆ బూట్లు వెనుక అంతగా అరిగిపోయి ఉండటం కనిపిస్తోంది.

సిమెంటు బెంచీ మీద వెనగ్గా వాలి, సిగరెట్ అంటించుకుని ఏదో ఆలోచనలో పడిపోయాడు ఏజెంట్ ఎక్స్.

వీడి దుంప తెగ! ఏక్షన్ ఏదీ లేకుండా ఇట్లా సోమరిగా కూర్చున్నాడేమిటి? దొంగలనీ, గూఢ చారులనీ ఫాలో చేయటం అంటే ఎంత కష్టమో, ఎంత థ్రిల్లింగ్ గా ఉంటుందో అనుకున్నాడు సత్యం. మరి ఇప్పుడిట్లా చప్పగా, బోర్ కొడుతూ ఉందేం అనుకున్నాడు.

చప్పున ఒక కొత్త ఆలోచన బుర్రలో తళుక్కు మంది. తన తెలివికి తనే మురిసి పోయాడు సత్యం.

ఇప్పుడు అర్థం అయింది. ఒక స్టాప్‌కి టికెట్ కొని, ఎవ్వరికీ తెలియకుండా ముందే దిగేసింది ఎందుకో. ఈ మనిషికి ఒక పార్ట్‌నర్ ఉండి ఉండాలి. వాణ్ణి కలుసుకోవాలనేమో ఇట్లా ఎవరూలేని ఈ స్థలాలలో వచ్చి కూచోవటం అనుకుంటూ, కొంచం దూరంలో అతగాడికి కనిపించకుండా మరో సిమెంటు బెంచీ చూసుకుని కూర్చున్నాడు సత్యం.

కొంచం సేపు దిక్కులు చూస్తూ గడిపాడు.

జేబులో ఉన్న జేబు దొంగని బయటికి తీసి చదవాలంటే భయం— అందులో పడిపోతే, పిట్ట తప్పించుకుని పోతే ఎలా అని.

అంత దూరంలో బటానీలు అమ్మే కుర్రవాడొకడు కనిపించాడు. చప్పుడు చేయకుండా వాణ్ణి పిలిచి, శబ్దం లేకుండా పావలా బటానీలు కొని జేబులో పోసుకున్నాడు. కాలక్షేపంగా బటానీలు ఒక్కొక్కటే నోట్లోవేసి నములుతూ కూర్చున్నాడు.

ఆ మధ్య చూసిన హిందీ సినిమాలో విలన్ ఎప్పుడూ చూయింగ్ గమ్ నముల్తూ ఉండటం గుర్తు వచ్చింది. అట్లా ఎందుకు నముల్తారో ఇప్పుడు తెలుస్తోంది అనుకున్నాడు సత్యం. సత్యానికి హిందీ రాదు. అయినా సరే అమితాబ్ బచ్చన్ హీరోగా నటించిన ప్రతీ హిందీ సినిమా చూసి తీరతాడు.

బటానీలు కాస్తా అయిపోతే మళ్ళీ ఇబ్బంది కదా అని, ఒక్కొక్కటే అతి జాగ్రత్తగా తీసి నోట్లో వేసుకుంటు న్నాడు.

ఏజెంట్ ఎక్స్ ముఖాన్ని ఒక పక్కనుంచి పరీక్షగా చూడగల అవకాశం దొరికిం దిప్పుడు సత్యానికి. అతను కాలిపోయిన సిగరెట్ పారేసి, రెండు చేతులు ఎత్తి తలవెనుక ఆన్చుకుని, బెంచీ మీద వెనగ్గా వాలి జారి కూర్చున్నాడు.

వయసు ముప్ఫయి లోనే ఉంటుంది. రిమ్‌లెస్ కళ్ళ జోడు పెట్టుకుని ఉన్నాడు. గడ్డం కొద్దిగా మాసి ఉంది. సన్నగా, పొడవుగా ఉన్న మీసాలు వంపు తిరిగి కిందికి దిగి నట్లున్నాయి. వెనక్కివాలి ఉన్నందుకేమో, గొంతు కింద ఎముక పొడుచు కొచ్చినట్లు ఎత్తి కనిపిస్తోంది. సిటీ ఫాషన్‌కి అనుగుణంగా, మెడల కిందికి పెరిగి ఉన్న జుట్టు అతని లాగే కేర్‌లేస్‌గా వదిలేసినట్లు కనిపిస్తోంది.

కళ్ళ జోడు తీసి మడిచి జేబులో ఉంచుకొని, మళ్ళీ వెనక్కువాలి కళ్ళు మూసుకున్నాడు ఏజెంట్ ఎక్స్ కొంపదీసి ఇట్లాగే నిద్రపోడుకదా అనిపించింది సత్యానికి. అసలీ వూళ్లో ఇల్లు, వాకిలీ ఉన్నాయో, లేదో! తన గొంగుపని మీద ఇక్కడికి వచ్చాడేమో!. అట్లా అయినా ఇలా పార్కుల్లో ఎందుకు ఉండి పోతాడులే. ఏ హోటల్లోనో గది తీసుకుని ఉండవచ్చుకదా? ఇవేళ ఎంత సేపయినా సరే ఈ మనిషి నివాస స్థానమేదో తెలుసుకునేదాకా వదల కూడదు అనుకున్నాడు సత్యం.

మెల్లగా చీకట్లు అలము కుంటు న్నాయి. అప్పు డొకరు, ఇప్పు డొకరుగా అటు వంపువెళుతున్న మను షులు నీడల్లా మాత్రమే కనిపిస్తు న్నారు సత్యానికి.

కాఫీ కోసం అన్నట్లుగా తలనొప్పి మొదలయింది. గూఢచారులు, ముఠా నాయకులు ఒకరి నొకరు వెంబడించు కుంటూ మామూలుగా ఏ కాఫీ లేదా భోజన హోటల్లోనో, ఏ బారు లేదా క్లబ్‌లోనికో దూరటం తెలుసు తనకు. మరి ఈమనిషేమిటో చిత్రంగా ఎటూ కదలకుండా కూర్చుండిపోయాడు. అతనే హోటలుకో వెళితే, తనకూ కాఫీ తాగే ఛాన్సు దొరికేది. గంట ఎనిమిది అవు తుండగా అతను పక్కనున్న లెదర్ బాగ్ చేత పుచ్చుకుని లేచాడు.

బ్రతుకు జీవుడా అనుకుని సత్యం కూడా కాళ్ళు విదిలించి లేచి అడుగులు వేశాడు.

అతను విధాన సౌధ వరకూ నడిచి, మెజిస్టిక్ వెళ్ళే బస్ ఎక్కాడు. వెంబడే సత్యం కూడా అదే బస్‌లో బయలు దేరాడు. ఇద్దరూ మైసూర్ బాంక్ స్టాప్ దగ్గిర దిగారు.

ఏజెంట్ ఎక్స్ అవెన్యూ రోడ్ పక్కనున్న ఇరుకు సందులో ఒక ఇంటి ముందర ఆగి తలుపు తీశాడు.

నాలుగు ఇళ్ళ అవతలే ఆగి చూస్తు న్నాడు సత్యం. అతను తాళం తీసి లోపలికి వెళ్ళటం, లైటు వెయ్యటం తెలుస్తూ ఉంది సత్యానికి.

బయటినుంచీ చూస్తే బాగా పాతదిగా, రెండు తప్పిస్తే మూడు గదుల ఇల్లుగా కనిపిస్తోంది. 'ఎవరు చూశారు, ఏదో ఒక గదిలోంచి నేల మాళిగ (అండర్ గ్రౌండ్) లోకి దారి ఉండొచ్చు. ఆ నేల మాళిగలో ఏ దొంగ నోట్ల మిషనో, దొంగ బంగారమో, ఇంకే రహస్య పత్రాలో ఉండచ్చు.' ఇలా అనుకుంటూ, ఆ మనిషి లోపల ఏం చేస్తున్నదీ ఎట్లా చూడాలా అని ఆలో చించాడు సత్యం.

ఈ ప్రాంతం అంతా బాగా పాత ఇళ్ళులా గున్నాయి. ఒక్క గదికయినా కప్పుకి గవాక్షం లాంటిది ఉండొచ్చు నేమో అనిపించింది. వూహ బ్రహ్మాం డంగా ఉందనుకుని, ఆ ఇంటికీ, పక్క ఇంటికీ మధ్యలో ఉన్న చిన్న సందులోంచి కిటికీ మీదుగా కాలువేసి అతి కష్టం మీద ఇంటి పై భాగాన్ని చేరుకున్నాడు. వీధిలో జన సందోహం అంతగా లేక పోవటం సత్యానికి మంచిదయింది.

పైన చేరుకున్న తర్వాత మాసు కుంటే మోకాలిదగ్గర పాంటు కొద్దిగా చినిగి చర్మం లేచిపోయింది. అంటిన మట్టిని దులుపుకుని, ఉమ్మివేసి రుద్దుకుని గవాక్షం అన్వేషణ ప్రారం భించాడు.

ఒక్క గదికి ఉన్న చిన్న చదరపు గ్లాస్ షీటు అమర్చిన గవాక్షంలోంచి వెలతురు రావటం కనిపించింది. ఉత్సా హంగా అటువెళ్ళి ముందుకి వంగ బోయాడు. లోపలినించి ఢోయ్‌మని గట్టిగా ఏదోశబ్దంవినిపించింది! అంతే— కింద బొక్కబోర్లా పడిపోయాడు. గుండె గుబేలు మంది. అయినా ఆశ్చర్యం ఆపుకోలేక అలాగే పడుకుని, మెడ సాచి అద్దంలోంచి లోపలికి చూశాడు. కిరోసిన్ స్టవ్, దానిమీద ఒక ప్రెషర్‌కుక్కర్ లీలగా కని పించాయి.

అర్థం అయింది అసలు రహస్యం! ఇంతమాత్రానికేనా ఇంత భయపడి పోయాను అని సిగ్గుపడి పోయాడు సత్యం.

అట్లాగే తను చూస్తూ ఉండగానే, లోపలి మనిషి కుక్కర్ దించి, అన్నం బయటికి తీసుకుని భోజనం చేయటం కనిపించింది. ఎందుకోగానీ, ప్లేట్‌లో సగం అన్నం ఉంచేసి చేయి కడిగేసు కున్నాడు అతను.

అది చూస్తోంటే తన ఆకలి గుర్తు వచ్చింది సత్యానికి. వంట గదిలో లైటు ఆరిపోయింది. 'ఇంకేం కనిపిస్తుందిలే' అనుకుని లేచి వచ్చేశాడు.


మేడమీదినుంచి దిగబోతూ, కిటికీ షేడ్ పట్టు తప్పి దభీమని కింద కూలబడిపోయాడు. నోరు విప్పి 'అబ్బా' అనాలన్నా భయం ఎవరు చూస్తారో నని. అతి ప్రయాసతో లేచి నిలుచుని ఇవతలకి వచ్చాడు.

ఇంట్లో అంతా చీకటిగా ఉంది. 'బహుశా నిద్ర కుపక్రమించాడేమో!' అనుకున్నాడు. అలవాటులేని ఎక్సర్‌సైజు వల్ల అలసటగా, ఆకలిగా ఉంది సత్యానికి. 'ఇక లాభంలేదు. ఇవాళ్టి కిది చాలు' అనుకుని అక్కడినించీ బయలు దేరాడు.

రెడ్డి భోజనశాలలో భోంచేయటం, తర్వాత గది చేరటం వరకే గుర్తుంది సత్యానికి. ఒళ్ళు తెలియకుండా నిద్ర పోయాడు. రాత్రి డ్యూటీ చేసి వచ్చిన కంపోజిటర్ శివరాం వచ్చి నిద్రలేపే దాకా, ఎంతఎండెక్కి పోయిందీ తెలియ లేదు. శివరాం, సత్యం రూంమేట్లు.

నిద్ర లేవగానే ఏజంట్ ఎక్స్ గుర్తొచ్చాడు. ముందు రోజు తన అడ్వెంచర్ ఎలా సాగిందీ కథలాగా శివరాంకి చెప్పాలని అనిపించింది. అయినా అసలు సంగతి అంతుతేలేదాకా, రహస్యాన్ని


# బాధ నుంచి సత్వర నివారణ కోసం




# కొత్త అనాసిన్


## దీన్లో బాధనివారణశక్తి ఎక్కువగా ఉంది

కొత్త అనాసిన్‌లో, ప్రపంచమంతటా డాక్టర్లు ఎక్కువగా సిఫార్సు చేసే బాధ నివారక ఔషధాలు మరింత ఎక్కువగా ఉన్నాయి.

తలనొప్పి, జలుబూ, పడిశెం, ఫ్లూ, నడుంనొప్పి, కండరాల నొప్పి, పంటి నొప్పి, వీటి కోసం చాలా బాగా పనిచేస్తుంది.

కేవలం అనాసిన్ పైనే విశ్వాసం ఉంచండి.

ఇప్పుడు సురక్షితమైన కొత్త ప్యాకింగ్‌లో దొరుకుతోంది



శక్తివంతమైన మరియు విశ్వసనీయమైన
మేనర్స్
అనాసిన్*

భారతదేశపు ఎక్కువ జనప్రియమైన నొప్పినివారించే ఔషధం

GM-1-82 TL

* ట్రేడ్ మార్క్ యొక్క లైసెన్సు పొందిన వాడకం దారులు : జెఫ్రీ మేనర్సు & కం. లి.

పూర్తిగా ఛేదించేదాకా ఎవరికీ చెప్పటం కూడదు అనుకుని ఉబలాటాన్ని చంపుకున్నాడు.

ఇవాళ ఏం చెయ్యాల్సిందీ ముందే నిర్ణయించి ఉన్నందు వల్ల, గబగబా ముఖం కడిగి స్నానం కానిచ్చి బయట పడ్డాడు. కాఫీ మాత్రం తాగేసి బస్ ఎక్కాడు. అవెన్యూ రోడ్ దగ్గర రాత్రి కాపలా కాసిన ఇంటి వరకూ వెళ్ళాల్సిన అవసరం కనిపించలేదు. సిటీ మార్కెట్ మీదుగా వెళ్ళే బస్ స్టాపులో నిలుచుని ఉన్నాడు ఏజంట్ ఎక్స్. నిన్నటి డ్రెస్‌లోనే ఉన్నాడు.

'ఒట్టి పిసినారిలాఉన్నాడు—బస్సులో తప్ప, ఆటోలు ఎక్కేలా కనిపించడు' అనుకున్నాడు సత్యం.

సిటీ మార్కెట్‌లో దిగి స్టేట్ బాంక్ వైపు నడుస్తున్న అతన్ని జాగ్రత్తగా వెంబడించాడు సత్యం. బాగా జనం ఉండటం వల్ల తన పని సులభం అయింది. చేతిలో లెదర్ బాగ్‌తో బాంక్ మెట్లెక్కుతున్న అతన్ని చూస్తే ఒక కొత్త వూహ వచ్చింది సత్యానికి. ఆ బాగ్‌లో దొంగ నోట్లున్నాయేమో—అవి మారుస్తాడు కాబోలు బాంకులో అనుకున్నాడు.

ఎట్లా తెలుసుకోవటం అనుకుంటూ కొంచంసేపు అక్కడే తచ్చాడాడు. ఏమైనా సరే అయిందని ధైర్యం చేసి మెట్లెక్కి లోపలికి వెళ్ళాడు.

హాల్లో అడుగు పెట్టగానే ఎదురుగా నాలుగో కౌంటర్ వెనుక కూచుని ఏదో లెడ్జర్‌లో వ్రాసుకుంటున్న అతను కనిపించాడు. మిగతా సీట్లు అన్నీ ఇంకా పూర్తిగా నిండలేదు. బాంకు తెరిచే సమయం ఇదే కావాలి అనుకున్నాడు.

పే ఇన్ చలాన్ స్లిప్ ఒకటి తీసుకుని ఏదో వ్రాస్తున్న వాడిలా లవుంజులో ఉన్న సోఫాలో కూర్చున్నాడు. మెల్లగా కౌంటర్‌ల వెనుక, లోపల టేబుళ్ళ దగ్గరా ఉన్న కుర్చీలన్నీ నిండిపోయాయి. కొద్దిగా జనం వస్తున్నారు.

ఏజంట్ ఎక్స్ స్టేట్ బాంక్‌లో ఉద్యోగి అని తెలిసిపోయింది సత్యానికి. ఇంకా ఇక్కడ టైము ఎందుకు వృథా చెయ్యాలి అనుకుని తన ఆఫీస్‌కి బయలుదేరాడు.

రిసెప్షన్‌లో టేబుల్ మీదున్న 'ప్రజాగీతం' కాపీ తీసుకుని చూశాడు. రెండవ పేజీలో మూడో కాలంలో ఉంది ఏజంట్ ఎక్స్ ఇచ్చిన ప్రకటన.

ఆలోచిస్తూ వెళ్ళి తన సీట్లో కూర్చున్నాడు. పోస్ట్‌లో వచ్చిన కొన్ని కవర్లు ఎదురు చూస్తున్నాయి తన కోసం. ఒక్కొక్కటే తీసి ప్రకటనల వ్రాత ప్రతులు, చెక్‌లు, డిమాండ్ డ్రాఫ్ట్‌లు వేరుచేసి లెడ్జర్‌లో వివరాలు ఎక్కించి, బిల్లులు తయారు చేయటం మొదలుపెట్టాడు.

పనిచేస్తున్నాడన్న మాటేగానీ, పేపర్లో వింత ప్రకటన, దాని ఆధారంగా తను చేసిన పరిశోధన గుర్తు వచ్చి, పదే పదే కలవర పెడుతున్నాయి మనసుని.

పదకొండున్నరికి వచ్చిన కాఫీ సేవించిన తర్వాత కొత్త ఆలోచన నొకటి వచ్చింది. ఆ ఆలోచనతో నిన్నటి రోజు పడిన శ్రమ అంతా వృథాయే అనిపించింది. నిన్న అతను ఎవర్నో కలిసి, ఏమిటో మాట్లాడతాడని చూడటం ఎంత పొరపాటు? ప్రకటన పేపర్లో వచ్చిందీ రోజు. దీన్ని చూసి అర్థం చేసుకుని వచ్చే వాళ్ళు ఎవరయినా ఈ రోజు కలవాలి. అవును. అంతే అయి ఉంటుంది. మరి ఈవేళ కలుసుకునే చోటు ఏదని ఉందో తెలుసుకోవాలంటే తనకి ప్రకటన అర్థం కావాలి అనుకుని పేపర్ తెచ్చుకుని చాలాసేపు పరీక్షించి మొదట్నించీ చివరికీ, పైనుంచీ కిందికీ ఎడమ నుండి కుడికీ, కుడి నుండి ఎడమకీ చదివి చూశాడు. ఊహుం. ఏమీ అర్థం కాలేదు.

పోనీ అని పేపర్ పడేసి ఆలోచించాడు.

ఒక్కటే దారి కనిపించింది సత్యానికి. సాయంత్రం బాంక్ మూసే వేళకి అక్కడే వెళ్ళి కాపు వేస్తే సరి అనుకున్నాడు.

చీఫ్‌తో పర్మిషన్ తీసుకుని నాలుగు గంటలకే బయలుదేరాడు సిటీ మార్కెట్‌కి. సత్యం బస్ దిగి వెళ్ళటమూ, ఏజంట్ ఎక్స్ బాంక్ మెట్లు దిగి, బయటికి రావటమూ ఒకే సారి జరిగాయి.


'ఫరవాలేదు. మిస్సయ్యాను కాదు' అనుకుని అతన్ని అనుసరించాడు. నేరుగా అతని వెంబడే కామత్ హోటల్లోకి నడిచాడు. కొంచెం దూరంగా వేరే టేబిల్ దగ్గర కూర్చున్నాడు జాగ్రత్తగా గమనిస్తూ.

అతగాడు సర్వర్‌కి టిఫిన్ ఆర్డర్ ఇస్తూ ఉండగా ఎవరో ఒకతను వచ్చి, "హలో ఆనంద్" అంటూ పక్కనే కూర్చునాడు. చాలా కాలం


# ఇంటి సినిమా యంత్రం

**(SILENT MOVIE)**

## ధర రూ. 150



సినిమా ఫిలిం రీళ్ళు కూడా మా వద్ద లభ్యమౌతాయి. ప్రొజెక్టర్ మరియు సినిమా ఫిలిం ధరల జాబితా కు సమగ్ర కేటలాగ్ పుస్తకానికిగాను రూ. 2-50 కు పోస్టేజి స్టాంపులు పంపండి. ఇంగ్లీషులో మాత్రమే వ్రాయండి.

ఉత్పత్తి దారులు:

**FILM COMPANY**
**(Established 1967)**
**Post Box No. 269**
**3, Thillaichidambara Nadar Street,**
**SIVAKASI-626123 Tamilnadu.**



# ఇది మీకు చాలా ఉపయోగం

మీ నిత్య వ్యవహారాలకు 'వ్యవహారదర్శిని' అనే తెలుగు పుస్తకం మీకు చాలా ఉపయోగం. అందులో ఏదైనా ఆస్తి కొనేటపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఏదైనా ఉత్పత్తి, వ్యాపారం చేయాలంటే, దేనికై వరివద్ద ఎలా లైసెన్సు తీసుకోవాలి, వివిధ జాతుల వివాహ విడాకుల నిబంధనలు, స్త్రీపురుషుల ఆస్తి హక్కులు ఎవరితోనైనా ప్రమాదం రాబోతుంటే, పోలీసు రక్షణకు ఎవరికెలా వ్రాయాలి, ప్రభుత్వ ఉచిత ఇండ్ల స్థలాలు పొందటానికి ఎవరికెలా ధరఖాస్తు వ్రాసి పంపుకోవాలి, నోట్లు దస్తావేజులు, ఒప్పందాల పత్రాలు, పిటీషన్లు, ఫిర్యాదులు, ఉత్తరాలు ఎలా వ్రాయాలి, వాటి వివిధ నమూనాలు, అనేక చట్టాల వివరాలు, ఇలాంటి వెన్నో మీకుపయోగపడేలా, తెలిసేలా వ్రాయబడ్డాయి. 300 పేజీల పుస్తకం. ధర రూ: 12. పోష్టు ఖర్చు లదనం. దేశసేవ ప్రచురణలు, 2. ఇందిరానగరు, సెంగలరావునగరు టూంకు సమీపాన, హైదరాబాదు-380 కు ఉత్తరం వ్రాసి మీ ఉపయోగానికో పుస్తకం వి.పి. పోష్టు ద్వారా వీలయినంత త్వరగా పొందండి

తర్వాత కలుసుకున్న స్నేహితుల్లాగా సంతోషంగా కబుర్లు చెప్పుకుంటున్నారు.

"ఎట్లా ఉంది లైఫ్?" కొత్తాయన అడిగాడు.

"ఏముంది మామూలే? అయినా నువ్వేమిటి బొత్తిగా కనిపించటమే లేదు. నిన్ను ఆ పాళ్యం బ్రాంచికి వేసినప్పటి నుంచీ కంపెనీ లేక చచ్చేంత బోర్‌గా ఉందనుకో, రాజు!"

'ఓహో ఏజెంట్ ఎక్స్ పేరు ఆనంద్, ఫ్రెండ్ పేరు రాజు అన్నమాట బాగుంది.' అనుకున్నాడు, సత్యం కాఫీ సేవిస్తూ. అతి జాగ్రత్తగా వాళ్ళ మాటలు వింటున్నాడు కానీ, అనుమానాస్పదమయిన అర్థాలు ఏవీ స్ఫురించటం లేదు. 'బహుశా ఈ రాజు మామూలే మిత్రుడే నేమో! ఆనంద్ సంగతి తెలిసి ఉండదు' అనుకుని వాళ్ళిద్దర్నీ వెంబడిస్తూ బయటికి నడిచాడు.

అక్కడినుంచీ నడిచే మిత్రు లిద్దరూ విధానసౌధ దారి పట్టారు. వాళ్ళ వెంట సమంగా నడవటం కష్టంగా ఉంది. అయినా విక్రమార్కుడి లాటి పట్టుదలతో ముందుకు సాగు తున్నాడు సత్యం. ఇవాళ అసలు సంగతేమిటో తనకు తెలిసి పోతుంది అనుకుంటే గొప్ప థ్రిల్‌గా ఉంది సత్యానికి.

ఆనంద్, రాజు చాలా సేపు విధాన సౌధ ముందర లాన్స్‌లో కూర్చుని, కబుర్లు చెప్పుకుంటూ ఉండిపోయారు.

'అరే ఈ ఏజెంట్ ఆనంద్ పార్ట్‌నర్‌ని కలవాల్సిన రోజు అంటే, ఈ రాజా ఇతన్ని వదలకుండా ఉన్నాడే జిడ్డులాగా' అనుకున్నాడు చిరాగ్గా.

ఏడు గంటలకి విధానసౌధ అంతటా పసుపు పచ్చలైట్లు వెలిగాయి. మిత్రు లిద్దరూ పాంట్లు కంటిన గడ్డి దులుపు కుంటూ లేచి నిలుచున్నారు. ఒకరి కొకరు గుడ్‌బై చెప్పుకున్నారు. తేలిగ్గా వూపిరి పీల్చుకుని ఆనంద్‌ని వెంబడించాడు సత్యం.

నిన్న ఎక్కిన బస్సే ఎక్కి బయలుదేరి అదే స్టాప్‌లో బస్ దిగాడు ఆనంద్. ఇంటికే నన్నమాట. 'అక్కడే కాబోలు మీటింగ్' అనుకుని ఉత్సాహంగా అడుగులు వేశాడు సత్యం.

చిత్రంగా ఇంటి తలుపు తాళం వేసి లేదు.

ఇది ముందే వూహించిన వాడిలా, ఎలాటి కంగారు లేకుండా నింపాదిగా నిలుచుని తలుపు తట్టాడు ఏజెంట్ ఆనంద్.

అయితే ప్రకటన చూసిన ఇతగాడి పార్ట్‌నర్ ముందే వచ్చి ఇంట్లోపల ఉన్నాడన్న మాటే అనుకుని, రోడ్డులో అటూ ఇటూ చూశాడు. ఎవరూ కనిపించ లేదు. ఇంటి పక్కన సందులో దూరి వెనక వయిపుగా వెళ్ళాడు.

దొడ్డి తలుపులు దగ్గరగా వేసి ఉన్నాయి. కొద్దిగా సందు చేసి చెవి ఆన్చాడు తలుపుకి. లోపల ఎవరో స్త్రీ కంఠం వినిపిస్తోంది. 'అయితే ఈ గాంగులో ఆడవాళ్ళుకూడా ఉన్నారన్న మాట' అనుకున్నాడు సత్యం.

మరింత శ్రద్ధగా ఆలకిస్తూ, చప్పుడు చేయకుండా నిల్చున్నాడు.

కొంచెం సేపు ఏమీ వినిపించ లేదు. మెల్లిగా ఇంకాస్త తలుపు తోసి కళ్ళు చికిలించి చూశాడు లోపలికి.

ఆనంద్ ఎవరో ఒక అందమయిన స్త్రీని కౌగిలించుకుని నిలుచుని ఉన్నట్లు, ఆమె జడ, వీపు మీద అతని చేతులు కనిపిస్తున్నాయి. 'ఇదేమిటి' అనుకున్నాడు సత్యం గాభరాగా.

"డార్లింగ్! ఇంకెప్పుడూ ఇట్లా నాతో పోట్లాడి వెళ్ళవుగా. నువ్వెట్లా చెపితే అలా చేస్తాను. నీ మాటకి అడ్డు చెప్పను. సారీ రాణీ" మాటల్లో తడబాటు కనిపిస్తోంది.

"పోనీ, డియర్! అదంతా పీడకలగా మరిచిపోదాం. మొత్తానికి భలే గట్టివారు మీరు. ఉత్తరం రాయకుండా, ఫోన్ చేయకుండా, నన్ను ఇంటికి రప్పించే ట్రిక్ వేశారు కదూ? మన చిన్నప్పటి 'ర' భాష ఇప్పుడు ఉపయోగించింది కదూ? పొద్దున్న పేపర్లో చూడగానే ప్రయాణం కట్టాను. అమ్మ, నాన్న ఎంత బలవంతం చేశారో ఇంకో రెండు రోజు లుండమని. అమ్మో నా మనసు ఆగేనా? రెక్కలు కట్టుకుని వచ్చేశాను" అంటూ ఉంది ఆమె.

కళ్ళు తిరిగి నట్లయింది సత్యానికి. కాళ్ళలో సత్తువ లేని వాడిలా అలా వాకిట్లోనే కూలబడి పోయాడు. మరు క్షణమే ఈ శబ్దానికి లోపలికి ఏ దొంగో వచ్చాడని ఇటు వయిపు వస్తారేమో అని భయం వేసింది. అంతే! బలం కూడ దీసుకుని, అక్కడినుంచీ బయట పడి పరుగు తీశాడు సత్యం. ★


నూతన యవ్వనం పొందండి.
సంతానవంతులు కండి. చర్మవ్యాధుల నుండి విముక్తులు కండి.



హస్త ప్రయోగము వలన కలుగు నరముల బలహీనత, శీఘ్ర స్ఖలనము, అంగము చిన్నదగుట, అవసర కాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట, సమస్త చర్మ వ్యాధులకు అద్భుత చికిత్స. పోస్టుద్వారా చికిత్స కలదు

ప్రతి ఆదివారము భీమవరం - షణ్ముఖలాడ్జి నందు ఉ॥ 9 నుండి సా॥ 6-30 వరకు క్యాంపు కలదు.

డా॥ డి. మార్కండేయులు, ఆయుర్వేద భిషక్
సెక్స్ అండ్ స్కిన్ స్పెషలిస్ట్
పార్క్ రోడ్, గుడివాడ-521 301.
ఫోన్స్ : 522 అండ్ 540

